FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || గురువారం 27, జూన్ 2024 || పేజీలు: 04

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా




### రెండోసారి అధ్యక్ష పదవి..

- మూజువాణి ఓటుతో విజయం
- మీ చిరునవ్వుతో లోక్‌సభలో ఆనందం వెల్లివిరుస్తుంది
- చరిత్రలోనే స్వర్ణయుగానికి మీరు నేతృత్వం వహిస్తున్నారు
- ఓం బిర్లాపై ప్రధాని ప్రశంసలు
- విపక్షాలకూ అవకాశమివ్వండి
- ఓం బిర్లాను కోరిన రాహుల్
- సస్పెన్షన్ల పర్వం కూడదన్న విపక్షాలు
- మోదీ, రాహుల్ పరస్పర కరచాలనం
- ఎమర్జెన్సీ, ఇందిరపై స్పీకర్ విమర్శలు
- భగ్గుమన్న కాంగ్రెస్, ప్రతిపక్షాలు
- సభ వెలుపల బీజేపీ ఆందోళనలు



నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ, జూన్ 26:

పద్దెనిమిదో లోక్‌సభ స్పీకర్‌గా బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. 48 ఏళ్ల తర్వాత మళ్లీ లోక్‌సభ సభాధ్యక్ష పదవికి ఎన్నిక జరగ్గా.. ఓం బిర్లా మూజువాణి ఓటుతో విజయం సాధించారు. దీంతో వరుసగా రెండోసారి సభాధ్యక్షులుగా ఎన్నికైన ఐదో స్పీకర్‌గా ఓం బిర్లా గుర్తింపు పొందారు. బుధవారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమయ్యాక.. ఓంబిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని మోదీ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో పాటు.. కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, టీడీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎన్డీయే ఎంపీలు ఈ తీర్మానాన్ని బలపరిచారు. ఇండియా కూటమి తరఫున కె.సురేశ్ పేరును ప్రతిపాదిస్తూ శివసేన(ఉద్ధవ్ వర్గం) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానాన్ని తీసుకురాగా.. విపక్ష కూటమి ఎంపీలు బలపరిచారు. అనంతరం మూజువాణి ఓటుతో ఓం బిర్లా మిగతా 2లో..



## త్వరలో విస్తరణ

### మంత్రివర్గ విస్తరణపై ఢిల్లీలో ముమ్మర కసరత్తు

- మూడ్రోజులుగా హస్తినలోనే ముఖ్యమంత్రి రేవంత్
- ఖాళీగా ఉన్న ఆరు స్థానాల భర్తీపై హైకమాండ్ దృష్టి
- ఖర్గే, రాహుల్ గాంధీ, వేణుగోపాల్‌తో వరుస భేటీలు
- భట్టి, ఉత్తమ్, శ్రీధర్‌బాబుతో పాటు ఆశావహులు ఇక్కడే..
- రేసులో రాజగోపాల్‌రెడ్డి, వివేక్, సుదర్శన్‌రెడ్డి, మల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్, బల్మూరి, వాకాటి..
- జూలై 1 లేదా 2న విస్తరణ ఉండొచ్చంటున్న ఏఐసీసీ..
- బలరాం నాయక్, మహేశ్‌గౌడ్,షెట్కార్‌లలో ఒకరికి పీసీసీ!
- రైతు కమిషన్ చైర్మన్‌గా పోచారం శ్రీనివాస్‌రెడ్డి!

నేటి ఫోకస్‌న్యూస్, న్యూఢిల్లీ-జూన్ 26:

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఢిల్లీలో ముమ్మర కసరత్తు జరుగుతోంది. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆరు స్థానాలను భర్తీ చేయడంపై నేతలు దృష్టి సారించారు. గడిచిన మూడు రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసి ఈ అంశంతో పాటు, పీసీసీ అధ్యక్షుడి నియామకంపై అధిష్టానం పెద్దలతో వరుస భేటీలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. బుధవారం ఏఐసీసీ పెద్దలతో సమావేశమయ్యారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత మిగతా 2లో..

## రాష్ట్రంలో రహదారులకు నిధులు..

- తెలంగాణకు వరంగా రీజినల్ రింగ్ రోడ్డు
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



➤ వివరాలు 02లో..

## కౌలు రైతులకూ భరోసా!

- ఈ సీజన్ నుంచే ఇచ్చేందుకు కసరత్తు
- కౌలు రైతులను ఎలా గుర్తించాలన్న దానిపై తర్జనభర్జన
- త్వరలో రైతు సంఘాలతో భేటీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్26:

కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ వానాకాలం నుంచే అమలు చేయాలని యోచిస్తోంది. రైతుభరోసాపై ఏర్పాటైన మంత్రివర్గ మిగతా 2లో..



## దేశానికే ఐకానిక్‌గా తెలంగాణ భవన్


- రెండు నెలల్లో ప్రారంభం.. రెండేళ్లలో పూర్తి!
- ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- సీఎం ఖరారు చేసిన వెంటనే పనులు ప్రారంభం
- రూ.500 కోట్లతో నిర్మాణం

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ:

దేశ రాజధానిలో నిర్మించబోయే తెలంగాణ భవన్ దేశానికి ఐకానిక్‌గా ఉంటుంద ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. రెండు నెలల్లోగా పనులు ప్రారంభించి రెండేళ్లలోపు నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. హంగూ, ఆర్భా టాలనేవి భవన్ నిర్మాణంలో కనిపించవని.. అయితే ఢిల్లీ వచ్చిన ప్రతి ఒక్కరూ ఆగి మరీ భవ న్ను చూసేలా మోడ్రన్‌గా నిర్మిస్తామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిజైన్‌ను ఖరా రు చేసిన మిగతా 2లో..

## ఢిల్లీకి చేరిన జీవన్‌రెడ్డి వ్యవహారం

- అదిష్టానం పిలుపుతో హస్తినకు వెళ్లిన తాటిపర్తి



➤ వివరాలు 02లో..

## ఐటీఐఆర్ ఇచ్చే వరకు మాట్లాడుతా..

- మోదీ రద్దు చేయకపోయి ఉంటే పదేళ్లలో 15 లక్షల ఉద్యోగాలు వచ్చేవి
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్26:

మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే రాష్ట్రానికి రావలసిన ఐటీఐఆర్ ప్రాజెక్టు ఆగిపోయిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ ఇచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టు గురించి ఐదు రోజుల క్రితం మాట్లాడానని అన్నారు. యువతకు మిగతా 2లో..



## తెలంగాణలో జూడాల సమ్మె విరమణ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్26:

తెలంగాణ ప్రభుత్వంతో జూడాల చర్చలు సఫలమయ్యాయి. మంత్రి దామోదర రాజనర్సింహ హామీతో జూడాలు సమ్మె విరమించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, జూడాలతో తాను రెండు సార్లు చర్చించానని తెలిపారు. వైద్య శాఖలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. 8లో ఆరు డిమాండ్లకు మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. కాగా, అంతకుముందు తెలంగాణ ప్రభుత్వం రెండు జీవోలను జారీ చేసింది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల జూడాల మిగతా 2లో..

## మేడిగడ్డ సరికాదని చెప్పినా వినలేదు

- డిజైన్‌కు అనుగుణంగా సాగని నిర్మాణం
- వేలకోట్లు నీటిపాలు చేశారు
- తెలంగాణ జనసమితినేత కోదండరామ్ వెల్లడి

2



# మేడిగడ్డ సరికాదని చెప్పినా వినలేదు..

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్26:** మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం మంచిది కాదని చెప్పినా గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రీ ఇంజినీరింగ్‌కు ముందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సుజల స్రవంతి పేరుతో ప్రారంభించారు. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు సరికాదని చెప్పినా భారాస ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణానికి సిద్ధమైంది. ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని క్యాట్ చెప్పింది. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే.. నిర్మాణం మరో రకంగా చేయడంతో కుంగిపోయింది. ప్రాజెక్టు నిర్మాణ మెటిరీయల్ సక్రమంగా లేదు, నిర్వహణ కూడా సరిగా లేదని డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకురాగలిగితే గతంలో ఖర్చు చేసిన నిధులకు సార్థకత దక్కుతుంది. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరాం. ఇంజినీర్ల సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసింది. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి. విచారణ కమిషన్ వేయాలని కోరిందే భారాస. కమిషన్ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీలో ఆ పార్టీ కోరింది. ప్రజల సొమ్మును ఏ ప్రభుత్వమైనా బాధ్యతగా ఖర్చు చేయాలి. విచారణ కమిటీని రద్దు చేయించి.. వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ తమపైన ఉన్న కేసులను ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యం. భారాస పాలనలో మాపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరుతున్నా. బొగ్గు గనులను వేలం వేయడమంటే అది ప్రైవేటీకరణకు దారి తీస్తుంది. బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా' అని కోదండరాం తెలిపారు.

# రహదారులకు నిధులు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జూన్26:** రాష్ట్రంలోని జాతీయ రహదారుల సహా అనేక అంశాలపై కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి గడ్కరీతో చర్చించినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్, హైదరాబాద్-విజయవాడ రహదారిని ఆరు లేన్లుగా మార్చే అంశంపై గడ్కరీతో చర్చించామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కలిసి పలు అంశాలను గడ్కరీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రాష్ట్రానికి అన్ని రకాలుగా సహకారం అందించాలని గడ్కరీని కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు ఒక వరంగా మారుతుందని చెప్పారు. కేంద్రం స్పందించిన తీరుపై తాను సంతోషిస్తున్నట్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విజయవాడ-నాగ్ పూర్ హైవేతో పాటు ఇతర రింగ్ రోడ్డుల విస్తరణ అంశాన్ని కూడా ప్రస్తావించినట్లు తెలిపారు. వీటితో పాటు సర్వీస్ రోడ్లు, గ్రామాలకు సంబంధించిన క్రాసింగ్ రోడ్లపై కూడా సానుకూలంగా స్పందించినట్లు స్పష్టం చేశారు. హైదరాబాద్ ? కల్వకుర్తి కొత్త రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనను కేంద్ర రోడ్లు, రవాణా శాఖమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. వీటన్నింటితో పాటు రాష్ట్రానికి రావల్సిన నిధులు, కేంద్ర విద్యాసంస్థలకు సంబంధించిన వాటిని కూడా అడిగినట్లు తెలిపారు. కేంద్రం ముందు ఉంచిన ప్రతిపాదనలకు సంబంధించి అన్ని సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు .


# కౌలు రైతులకూ భరోసా!

(మొదటి పేజీ తరువాయి..)

ఉపసంఘం మార్గదర్శకాలు ఖరారు చేసే పనిలో నిమగ్నమైంది. ఎన్నికలకు ముందు రైతులతోపాటు కౌలు రైతులకు కూడా రైతుభరోసా సాయాన్ని అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా ఏడాదికి ఎకరానికి రూ.15 వేల పెట్టుబడి సాయం అందించనుంది. అయితే కౌలు రైతులను గుర్తించడమే ప్రభుత్వానికి అసలు సవాల్‌గా మారింది. చాలామంది కూలీలు రైతుల వద్ద కొంత భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తుంటారు. కొందరు రైతులు కూడా తమ భూమితోపాటు ఇతర రైతుల వద్ద కౌలుకు తీసుకొని కూడా సాగు చేస్తుంటారు. ఇలా రెండు విధాలుగా కౌలు రైతులుంటారు. ఒకరు భూమి ఉన్నవారు, ఇంకొకరు భూమిలేని కౌలు రైతులు. రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులుండగా కౌలు రైతులు సుమారు 25 లక్షల వరకు ఉంటారని అంచనా. అయితే వీరిని గుర్తించేందుకు 2011లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతుల చట్టం తెచ్చింది. దీనిప్రకారం కౌలు రైతులను గుర్తిస్తామని ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ చట్టం ప్రకారం కౌలు రైతులకు అనేక అధికారాలు సంక్రమిస్తాయి. అదేవిధంగా చట్టపరంగా కౌలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అసలు రైతులు కౌలుపై అధికారికంగా ఒప్పందం చేసుకోవడానికి ముందుకొచ్చే అవకాశం ఉంటుందా అన్న సందేహం తలెత్తుతోంది. కౌలు రైతు కోసం అసలు రైతు పెట్టుబడి సాయాన్ని కోల్పోయేందుకు సిద్ధంగా ఉంటారా అనేది ప్రశ్న. ఇలాంటి పరిస్థితుల్లో కౌలు రైతులను ఎలా గుర్తించాలన్న దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఏదిఏమైనా జూలై 15లోపు రైతుభరోసాపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఉపసంఘాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సబ్‌కమిటీ త్వరలో పలువురు రైతు సంఘాల నేతలతోనూ, మేధావులతోనూ సమావేశం కానుంది. రైతుభరోసా మార్గదర్శకాల్లో భాగంగానే కౌలు రైతులకు ఎలా ఇవ్వాలన్న దానిపై అభిప్రాయాలు స్వీకరిస్తారు. కాగా, రైతు భరోసాకు నిబంధనలు కఠినంగా ఉంటాయన్న చర్చ జరుగుతోంది. పీఎం కిసాన్ మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుంటారన్న వాదనలు కూడా ఉన్నాయి. వాస్తవంగా రైతుబంధుకు, రైతుభరోసాకు మధ్య భారీ వ్యత్యాసం ఉంటుందని అధికారులు అంటున్నారు. అదీగాక రైతుబంధు మార్గదర్శకాలన్నీ పూర్తిస్థాయిలో మారుతాయని, దాని స్వరూపమే మారుతుందని చెబుతున్నారు.

# బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ.20 కోట్లు విడుదల

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్26:** తెలంగాణలో ఆషాఢ బోనాల ఉత్సవాలనుల ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇందుకోసం ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ విషయాన్ని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలను ప్రతిబింబించేలా ఈ ఉత్సవాలను నిర్వహించాలని దేవాదాయ శాఖ అధికారులను మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. గోల్కొండ కోటలో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రులు కొండాసురేఖ, పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. మీటింగ్ కి అటెండ్ కానీ అధికారులపై మంత్రి కొండా సురేఖ సీరియస్ అయ్యారు. మీటింగ్ కు రాని అధికారు లకు మెమోలు ఇష్యూ చేయాలని ఆదేశించారు. లక్షల మంది జరుపుకునే పండుగకు సంబంధించి మీటింగ్ పెడితే. మంత్రులు, మేయర్ వస్తే అధికారులు రారా అని ప్రశ్నించారు. గోల్కొండ కోటలో 9 వారలు బోనా లు సమర్పించే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు మంత్రి.





# లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్ ప్రకటించారు. ఆ వెంటనే ప్రధాని మోదీ లేచి.. ఓం బిర్లా వద్దకు వెళ్లి, ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఓం బి ర్లా వద్దకు వెళ్తుండగా.. మోదీ ఆయనను రమ్మంటూ ఆహ్వానించారు. వీరిద్దరూ కలిసి ఓం బిర్లాకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మోదీ, రాహుల్ కరచాలనం చేసుకున్నారు. ఆ తర్వాత పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు వీరిద్దరితో కలిసి ఓం బిర్లాను స్పీకర్ స్థానం వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ సభలో సంప్రదాయాలు, విలువలను కాపాడతానన్నారు. సభలో భిన్నాభిప్రాయాలు, విమర్శలు ఉండొచ్చని, అయితే.. లోక్‌సభ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలను ఏర్పరచకూడదని కోరారు. సభను అడ్డంకులు లేకుం డా నడపాలన్నదే తన అభిమతమన్నారు. ప్రతిపక్షాలు ఇచ్చే నిర్మాణాత్మక సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఒక పార్టీ నుంచి ఒకేఒక్క సభ్యుడున్నా.. అతనికి కూడా మాట్లాడే సమయం దక్కాలి. ప్రతి ఒక్కరూ పార్లమెంటరీ సంప్రదాయాలను పాటించాలి. అలా జరగని పక్షంలో.. కొన్నిసార్లు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. నేనెప్పుడూ ఏ సభ్యుడికి వ్యతిరేకంగా ప్రవర్తించాలని కోరుకోను" అని స్పష్టం చేశారు. అనంతరం లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్‌గాంధీ నియామకాన్ని ఆమోదిస్తూ పార్లమెం ట్ వ్యవహారాల శాఖ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. పార్లమెంట్ చట్టం-1977 ప్రకారం ఆయనకు అన్ని రకాల వసతులను కల్పించనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.

**ప్రధాని మోదీ ప్రశంసలు..**

ఓం బిర్లా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికవ్వడంతో ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. "మీ చిరునవ్వుతో సభలో ఆనందం వెల్లివిరుస్తుంది. మీ చిరునవ్వు సభను ఎల్లప్పుడూ సంతోషకర వాతావరణంలో ఉంచుతుంది. కొన్ని దశాబ్దాలుగా సభాపతిగా పనిచేసిన వారంతా ఎటువంటి పోటీని ఎదుర్కోలేదు. కానీ మీరు ఎన్నికల్లో గెలిచి, చరిత్ర సృష్టించారు. చరిత్రలోనే స్వర్ణయుగానికి మీరు నేతృత్వం వహిస్తున్నారు. కొత్తగా లోక్‌సభకు ఎన్నికైన వారికి మీ పనితీరు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆశిస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. "గత ఐదేళ్లలో స్పీకర్‌గా మీ హయాంలో సభ 97% ఉత్పాదకతను సాధించింది. పాతికేళ్లలోనే ఇది అత్యధికం. ఇది ఒక భవనం.. నాలుగు గోడలే కాదు. 140 కోట్ల ప్రజల ఆశాకిరణం. వచ్చే ఐదేళ్లు మీరు సభ్యులందరి కీ మార్గదర్శనం చేస్తారని విశ్వసిస్తున్నాను" అని మోదీ అన్నారు.

**విపక్షాలకు అవకాశం ఇవ్వాలన్న రాహుల్..**

ప్రజావాణిని బలంగా వినిపించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పీకర్‌ను కోరారు. ఓం బిర్లాకు ఇండియా కూటమి తరఫున శు భాకాంక్షలు చెప్పారు. లోక్‌సభ భారతదేశ ప్రజల స్వరాన్ని వినిపించాలని ఆకాంక్షించారు. "ప్రభుత్వానికి రాజకీయంగా బలం ఉండొచ్చు. విపక్షాలు ప్రజావాణికి ప్రాతినిధ్యం వహిస్తాయి. సభ సజావుగా సాగడానికి ప్రతిపక్షం సహకరిస్తుంది. గతంతో పోలిస్తే.. ఈ సారి మంచి వాతావరణంలో సభ నడుస్తుందని ఆశిస్తున్నాను. సభను ఎంత సమర్థంగా నడుపుతున్నామనేది ముఖ్యం కా దు. ఈ సభలో దేశ ప్రజల స్వరాన్ని ఎంతవరకు వినిపిచేందుకు అవకాశం ఇస్తున్నామనేది ముఖ్యం. ప్రజా సమస్యలను బలంగా వినిపించేందుకు విపక్షాలకు అవకాశం ఇస్తారని ఆశిస్తున్నాను" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

# వారంలో విస్తరణ!

(మొదటి పేజీ తరువాయి..)

రాహుల్‌గాంధీలతో జరిపిన భేటీల్లో మంత్రివర్గ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్ లభించడంతో పాటు, కొన్ని పేర్లపై సానుకూలత వ్యక్తమైనట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఆయా పేర్లపై రాష్ట్ర సీనియర్ మంత్రుల అభిప్రాయాలను నేతలు తీసుకున్నట్లు తెలిసింది. అన్నీ కుదిరితే వారంలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

**మూడు కోణాల్లో పరిశీలన:** రాష్ట్ర కేబినెట్‌లో ప్రస్తుతం 12 మంది మంత్రులు ఉండగా, మరో 6 స్థానాలు భర్తీ చేసేందుకు అవకాశం ఉంది. ఈ ఆరు స్థానాలకు ప్రస్తుతం 10 నుంచి 12 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోటీ పడుతున్నట్లు సమాచారం. ప్రధానంగా రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పి.సుదర్శన్‌రెడ్డి, టి.రామ్మోహన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి లాంటి వారు రేసులో ఉన్నారు. అయితే ఇప్పటివరకు అసలు ప్రాతినిధ్యం లేని జిల్లాల్లో నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి పేరు ప్రధానంగా వినిపిస్తున్నా, ఇటీవలే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సీనియర్ నేత పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేరు సైతం తాజాగా తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఆయనకు రైతు కమిషన్ చైర్మన్ పోస్టు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది.

**సీఎంతో రాష్ట్ర నేతల సమావేశాలు..**

సుదర్శన్‌రెడ్డికి సీనియర్ నేతలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్, భట్టి విక్రమార్కలు మద్దతిస్తున్నట్లు సమాచారం. రంగారెడ్డి జిల్లాకు చెందిన మల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలు ఇద్దరూ గడిచిన మూడ్రోజులుగా ఢిల్లీలోనే ఉండి బలంగా లాబీయింగ్ చేస్తున్నారు. బుధవారం ఈ ఇద్దరు సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. బీసీ సామాజిక వర్గం నుంచి మహేశ్‌గౌడ్, వాకాటి శ్రీహరి పేర్లు పరిశీలనలో ఉండగా, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన శ్రీహరికి మంత్రి పదవి దాదాపు ఖరారైందని అంటున్నారు. వీరిద్దరు కూడా మూడ్రోజులుగా ఢిల్లీలోనే మకాం వేశారు. శ్రీహరి సైతం బుధవారం ముఖ్యమంత్రిని కలిసి తన పేరు పరిశీలనకు విన్నవించినట్లు తెలిసింది. వెలమ సామాజిక వర్గం నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్ రావు, మదన్‌మోహన్‌తో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ల మధ్య పోటీ నెలకొన్నట్లు సమాచారం. అయితే ఈ సామాజిక వర్గం నుంచి ఇప్పటికే జూపల్లి కృష్ణారావు ఉన్నందున మరొకరికి అవకాశం ఇస్తారా? లేదా? అన్న దానిపై చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. ప్రేమ్‌సాగర్‌రావుకు అవకాశం ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించినట్లు తెలిసింది. ఇక ఎస్సీ కోటాలో జి.వివేక్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ప్రాతినిథ్యం లేని జిల్లాలు, సామాజిక వర్గాలతో పాటు ఇటీవలి పార్లమెంట్ ఎన్నికల్లో వారి పనితీరు ఆధారంగా మంత్రి పదవులు భర్తీ చేసేందుకు కసరత్తు జరుగుతున్నట్లు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి.

**నేతలు బిజీబిజీ..**

మంత్రివర్గ విస్తరణపై రెండ్రోజుల కిందటే మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో చర్చలు జరిపిన సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం మరోమారు వారితో సమావేశమయ్యారు. విస్తరణ విషయంలో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మరోపక్క పదవుల పంపకంపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబులు ముందు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీప్‌దాస్ మున్షీతో భేటీ అయ్యారు. కాగా కేబినెట్ విస్తరణపై హైకమాండ్ పెద్దలు రెండు రోజుల్లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని, జూలై 1 లేదా 2న విస్తరణ జరగవచ్చని తెలిసింది.

**పీసీసీ రేసులో ముగ్గురు..**

పీసీసీ అధ్యక్ష పదవి కోసం ప్రధానంగా మూడు పేర్లపై హైకమాండ్ పెద్దల వద్ద చర్చలు జరిగినట్లు తెలిసింది. ఎంపీలు బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ ఈ పదవికి పోటీ పడుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకు పీసీసీ పదవిని ఎస్టీకి ఇవ్వనందున బలరాం పేరును ముఖ్యమంత్రి ప్రతిపాదించినట్లు తెలిసింది. అయితే ఆయన పేరును కొందరు వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. దీంతో మహేశ్‌గౌడ్‌కు రేవంత్, ఇతర సీనియర్లు మద్దతు పలికినట్లు తెలుస్తోంది. మహేశ్‌గౌడ్ కూడా హైకమాండ్ పెద్దలతో తనకున్న పరిచయాలను ఆధారంగా చేసుకుని లాబీయింగ్ చేస్తున్నారు.

# దేశానికే ఐకానిక్‌గా తెలంగాణ భవన్..

(మొదటి పేజీ తరువాయి..)

వెంటనే పనులు ప్రారంభమవు తాయ ని తెలిపారు. బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఏపీ జితేందర్ రెడ్డి బాధ్య తల స్వీకారం కార్యక్రమానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పదేళ్లుగా తెలంగాణకు ఢిల్లీలో భవన్ లేకపోవడం బాధాకరమని కోమటిరెడ్డి పేర్కొ న్నారు. సుమారు రూ.400-500కోట్ల బడ్జెట్‌తో తెలంగాణ భవన్ అదిరిపోయేలా నిర్మిస్తామని చెప్పారు. రెండు కంపెనీలు బిల్డింగ్ నిర్మాణం గురించి ప్రజెంటేషన్ ఇచ్చాయన్నారు. వాళ్లు గోపురం టైపులో నిర్మిద్దామనే డిజైన్ ఇవ్వడంతో..తాను కొన్ని మార్పులు చేసినట్లు చెప్పారు. సింపుల్ లుక్‌లో భవన్ అదిరిపోయేలా ఉండాల ని సూచించినట్లు తెలిపారు. అందుకు తగ్గ డిజై న్లు వచ్చిన వెంటనే 2 నెలల్లోపే నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని వివరించారు. హైదరా బాద్ హౌజ్ పక్కన గవర్నర్, సీఎం బంగ్లాలు నిర్మించాలని యోచిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఢిల్లీలోని ఏపీ భవన్‌కు సంబంధించిన 19 ఎకరాల ఆస్తుల్లో 42% వాటా తెలంగాణకు రావాల్సి ఉందని కోమటిరెడ్డి తెలిపారు. ఈ ఆస్తులను సాధించుకోవడంలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పటౌడీ హౌజ్, హైదరాబాద్ హౌజ్‌ల పక్కన స్థలాలు తెలంగాణకు కేటాయించాలంటూ అప్పటి సీఎం వైఎస్ జగన్‌ను తాను కోరడంతో ఆయన వెంటనే ఓకే చేసినట్లు చెప్పారు. ఆ వెంటనే అప్పటి సీఎస్ జవహర్ రెడ్డితో కూడా మాట్లాడి ఏపీ, తెలంగాణకు కేటాయించాల్సిన ఆస్తులపై చర్చించి కేంద్రానికి తెలిపామన్నారు. కేంద్రం కూడా స్థలాల్ని రెండు రాష్ట్రాలకు విభజన చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. కేంద్రంతో మంచిగా ఉంటూనే రాష్ట్రానికి రావాల్సిన వాటిపై పోరాడి సాధించుకుంటామన్నారు. హైదరాబాద్%-%విజయవాడ బుల్లెట్ ట్రైన్, కృష్ణా%-% గోదావరి ట్రిబ్యునల్ వ్యవహారం వంటి సమస్యలకు కేంద్రం నుంచి పరిష్కారాన్ని సాధిస్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

## - కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సిబిఐ

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జూన్26:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారంలో మనీల్యాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి , ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా,ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్ట్ చేసింది.ఆయన అరెస్ట్‌కు కోర్టు బుధవారం అనుమతించడంతో రౌస్ అవెన్యూ కోర్టు లోనే సీబీఐ అదుపు లోకి తీసుకుంది. అనంతరం న్యాయమూర్తి అమితాబ్ రావత్ ఎదుట హాజరుపరిచిన అధికారులు ఐదు రోజుల కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఇదే కేసులో ట్రయల్ కోర్టు గత గురువారం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయగా, దీనిపై ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. దిగువ న్యాయస్థానం తమ వాదనలకు తగినంత సమయం ఇవ్వలేదని ఆరోపించింది. దీంతో ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఈడీ సమర్పించిన ఆధారాలను ట్రయల్ కోర్టు పరిగణ నలోకి తీసుకోవడంలో విఫలమైందని, బెయిల్ మంజూరులో నిర్ణయం తీసుకునేటప్పుడు సమగ్ర పరిశీలన చేయలేదని ఆక్షేపించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. అయితే హైకోర్టు నిర్ణయం వెలువడిన తరువాత దీనిపై విచారణ చేపడతామని స్పష్టం చేసింది. బుధవారం దీనిపై విచారణ చేపట్టింది. పిటిషన్‌ను తాజాగా కేజ్రీవాల్ తరఫున న్యాయ వాదులు వెనక్కు తీసుకున్నారు. పిటిషన్ ఉపసంహరించుకుంటామని కేజ్రీవాల్ కోరగా, అందు కు జస్టిస్ మనోజ్‌మిశ్రా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ద్విసభ్య ధర్మాసనం అనుమతించింది. హైకోర్టు పూర్తిస్థాయి ఉత్తర్వులు, సిబిఐ అరెస్ట్ వంటి పరిణామాల నేపథ్యంలో సమగ్ర పిటిషన్ దాఖలు చేస్తామని న్యాయవాది అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానానికి తెలిపారు.

# ఐటీఐఆర్ ఇచ్చే వరకు మాట్లాడుతా..

(మొదటి పేజీ తరువాయి..)

ఉద్యోగాలు దొరికే అంశం కాబట్టి ఐటీఐఆర్ ప్రాజె క్టును మంజూరు చేసేంత వరకు తాను కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడుతూనే ఉంటానని, ఇలా ఐదు రోజులకు ఒకసారి దీనిమీద మాట్లాడతానని తేల్చిచెప్పారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఐటీఐఆర్‌కు అనుమతి ఇవ్వడమే కాక, 50 వేల ఎకరాల్లో ఈ ప్రాజెక్టును పెట్టాల ని నిర్ణయించిందని, తద్వారా 60 లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా వేసిందని వివరించారు. మోదీ ప్రధాని అయ్యాక దానిని రద్దు చేశారని అన్నారు. మోదీ ఆ ప్రాజెక్టును రద్దు చేయకపోయి ఉంటే పదేళ్లలో 15 లక్షల ఉద్యోగాలు వచ్చేవన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయి ఉంటే.. తామే ఐటీఐఆర్ తెచ్చే వాళ్ళమని పేర్కొన్నారు. పార్లమెంటు సమావేశాలు ముగిసిన తరువాత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లను కలిసి వినతిపత్రం సమర్పిస్తానని, రద్దు చేసిన ఐటీఐఆర్ మళ్లీ తెమ్మని అడుగుతానని అన్నారు. ఎంపీ రఘునందన్‌రావు తనకు ఐటీఐఆర్ గురించి అ ఆ లు కూడా తెలియవని అన్నారని, విద్యాపరంగా తాను వీక్ అని ఒప్పుకుంటున్నట్లు చెప్పారు. అయితే, రఘునందన్‌కు ఆర్ఎస్ఎస్ శాఖల గురించి, జగ్గారెడ్డి గురించి తెలియదని, కిషన్‌రెడ్డి, దత్తాత్రేయలను అడిగితే చెపుతారని పేర్కొన్నారు.

# సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్ర

**నేటి ఫోకస్ న్యూస్, భూపాలపల్లి-జూన్26:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనులనువేలం వేయడాన్ని రద్దు చేయాలని నిరసిస్తూ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమితి సభ్యుడు మోటపలుకుల రమేశ్, భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధి కారంలోకి రాగానే 60 సింగరేణి బ్లాకులను వేలం వేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పగించడం వల్ల అనేకమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు.ఉత్తర తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణి సంస్థను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ప్రైవేటీకరణను అడ్డుకోకపోవడం సిగ్గుచేటన్నారు. సింగరేణికి నూతన గనులు రాకుంటే 5 సంవత్సరాల్లోనే మూతపడే ప్రమాదం పొంచి ఉందన్నారు.






# మాదక ద్రవ్యాలు ఉపయోగించినా.. సరఫరా చేసినా..
# ఇతరులు వాడటానికి ప్రోత్సహించినా.. కఠిన శిక్షలు

◆ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీమతి మట్ట సరిత

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 26:** పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జే లక్ష్మీనారాయణ అధ్యక్షతన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులచే మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ కోర్టు జడ్జి శ్రీమతి మట్ట సరిత పాల్గొని అందరితో ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుక్త వయసు పిల్లల్లో విపరీతమైన ఉత్సాహం ఉంటుందని పలు రకాల సాహసాలు చేయాలని, వారి మనసు ఆరాట పడుకుంటుందని అది వారిని స్నేహితుల ఒత్తిడి వలన అయితేనేమి, సరదాల వల్ల అయితేనేమి వారిని మత్తు పదార్థాల వైపు నడిపించే ప్రమాదం ఉందని తద్వారా అనేకమైన నేరాలు-ఘోరాలు సమాజంలో జరుగుతాయని అన్నారు. మొదట సరదాగా సాహసంగా ప్రారంభమై ఆ తర్వాత అది వ్యసనంలా మారుతుందని, చివరకు జీవితాన్ని నాశనం చేసేందుకు అంటు వ్యాధిలా శరీరమంతా వ్యాపిస్తుందని అన్నారు. మత్తు పదార్థాలు సేవించిన తర్వాత మెదడులో డోపమైన్, సెరాటోనీన్ ఉత్ప్రేరకాలు విడుదలవడం వల్ల ఉత్తేజంగా హుషారుగా ఉన్నట్లు అనిపిస్తుందని అది కొద్దిసేపు మాత్రమే ఉంటుం దన్నారు. దాంతో మళ్లీ మళ్లీ మత్తు పదార్థాలు తీసుకోవాలనిపించి ఇలా క్రమంగా ఒక వ్యక్తి వాటికి బానిసైపోయి ఆరోగ్య సమస్యలు చుట్టు ముట్టి అనారోగ్యాన్ని కొని తెచ్చుకునే ప్రమాదం ఉందన్నారు. ఈ దుష్ప్రభావం వల్ల కుటుంబాలు అల్లకల్లోల మవడమే కాకుండా మానసిక సమ స్యలు, నిరాశ, ఆందోళన చిన్నతనంలో ఎదురయ్యే చేదు అనుభవాలు, చెడు స్నేహాలు,



కారణం కావచ్చు అన్నారు. అందువల్ల తల్లిదండ్రులు ఇంట్లో పెద్దలు పిల్లలను నిత్యం గమనిస్తూ ఉండాలని, వారు చెడుదారుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా వివిధ రకాల మాదకద్రవ్యాలను ఉపయోగించిన సరఫరా చేసిన ఇతరులు వాడటానికి ప్రోత్సహించిన కఠిన శిక్షలు తప్పవన్నారు. విద్యార్థులు వాటి ప్రభావానికి లోను కాకుండా చదువు మీద శ్రద్ధ వహించి ఉన్నత ఆశయాన్ని ఎంచుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగి విద్య నేర్పిన గురువులకు, పెంచిన తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా గతంలో కొంతమంది విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి తెలిసి తెలియని చేసిన పొరపాటు వల్ల కేసులపాలై చేతి కందిన ఉద్యోగం చేజారిపోయి నష్టపోయిన సంఘటనలు పోలీసుల విచారణలో బహిర్గతం అయ్యాయని అన్నారు. అనంతరం తొర్రూర్ లీగల్ సెల్ కమిటీ బృందం, పోలీస్ శాఖ కూడ వివిధ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ చేయించి మాదకద్రవ్యాల గురించి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.రాములు, ఎం ఎన్ ఓ బుచ్చయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కల్వకొలను ప్రవీణ్ రాజు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గణపురం రామకృష్ణ, ఏపీపీ గణేష్, ఆనంద్, న్యాయవాదులు బి వెంకన్న, నాగరాజు, కుమార్, వెంకటేశ్వర్లు,సెకండ్ ఎస్ఐ రాంజీ నాయక్, వివిధ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బాలంరాయి ఆటో, బస్సు డ్రైవర్లకు ఎమ్మెల్యే భరోసా

◆ బాలంరాయి కమాన్ లేబర్ అసోసియేషన్ సభ్యులను ఇబ్బందులకు గురి చేయొద్దు: ఎమ్మెల్యే

◆ వివిధ సమస్యలపై డ్రైవర్లు చిరు వ్యాపారులు ఎమ్మెల్యేకు వినతి



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 26:**


కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో బాలంరాయి చౌరస్తాలోని ఆటో స్టాండ్ ప్రాంతం నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆ ప్రాంతాన్ని, ఆటో యూనియన్, బాలంరాయి కమాన్ లేబర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, పరిశీలించారు. కారానా ఇన్స్పెక్టర్, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ చేసి మాట్లాడుతూ, ఇక్కడి వారికి ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని చెప్పారని, ఆటో యూనియన్ సభ్యులు తెలిపారు. ఆటో నడిపించే డ్రైవర్లు మరియు ఇక్కడ రోడ్డు సైడ్ చిరు వ్యాపారులు ఉపాధిని దృష్టిలో పెట్టుకొని వారికి తగిన న్యాయం చేయడంతో వివిధ జిల్లా, రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అసౌకర్యాలకు గురికాకుండా, ఈ ప్రాంతంలో బస్సులను నిలిపే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆటో డ్రైవర్లకు మరియు చిరు వ్యాపారస్తులకు భరోసా ఇచ్చారు. ప్రయాణికులకు స్థానిక ప్రజలకు పబ్లిక్ మరుగుదొడ్లను మూత్రశాల వసతులను కల్పిస్తామని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్, అజీమ్, సయ్యద్ మస్తాన్, మహమ్మద్ హాజీ, పండు చౌహాన్, సమీర్, జమల్, ముజ్జు, బాలం రాయి కమాన్ లేబర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కారు పార్టీ దిగి కాంగ్రెస్‌లో చేరిన పీర్జాదిగూడ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్

**నేటి ఫోకస్ న్యూస్, మేడిపల్లి జూన్ 26:**

పీర్జాదిగూడ 18వ డివిజన్ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో సుమారుగా 300 మందితో చేరారు ఈ సందర్భంగా కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకి ఆకర్షితులమై 18వ డివిజన్ అభివృద్ధికై మా వార్డుకు సంబంధించిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుల అందరితోని సమావేశంమై మా డివిజన్ పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తల అభీష్టం మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు అనంతరం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ అండదండలు వారికి ఎల్లవేళలా ఉంటాయని భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# చంద్రయ్య మృతికి నామ సంతాపం

ఫోన్‌లో ఏదునూరి కుటుంబ సభ్యులకు నామ పరామర్శ

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,వైరా జూన్ 26:**

బీఆర్ఎస్ వైరా మండల నాయకులు ఏదునూరి శ్రీనివాసరావు తండ్రి ఏదునూరి చంద్రయ్య ఇటీవల మృతి చెందగా,బుధవారం వైరాలో దశ దిన కర్మ కార్యక్రమం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఏదునూరి శ్రీనివాసరావు కు ఫోన్ చేసి, పరామర్శించి, వారి తండ్రి మృతికి సంతాపం తెలిపి,నివాలర్పించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని దైవాన్ని కోరుకున్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మానసిక భరోసా కల్పించారు.

**కనకమేడల సంతాపం..**

కాగా నామ నాగేశ్వరరావు ఆదేశాలతో ఖమ్మంలోని నామ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ నేతృత్వంలో కూడా పార్టీ నాయకులు వైరా వెళ్లి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, చంద్రయ్య చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, నివాలర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను కలిసి, పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, షేక్ సైదా, వీసం శ్రీనివాసరావు, గుగ్గిళ్ల రాధాకృష్ణ, వాకదాని కోటేశ్వరరావు, శింగారపు నరేష్ పాల్గొన్నారు.



# విలీనాన్ని వేగవంతం చేసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలి

◆ విలీన ప్రక్రియకు సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు

◆ హర్షంవ్యక్తం చేస్తున్న కంటోన్మెంట్ వికాస్ మంచ్ సభ్యులు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 26:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నత అధికారులు విలీన ప్రక్రియను ప్రారంభించినందుకు హర్షంవ్యక్తం చేస్తూ, విలీనం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిచొరవ, ఎమ్మెల్యే శ్రీగణేష్ పట్టుదలను అభినందిస్తూ, ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను శాలువాతో సన్మానిస్తున్న కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షుడు గడ్డం ఏబుల్, ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వతంత్రం వచ్చి ఏడు దశబ్దాలు అయిపోయిన గాని కంటోన్మెంట్ కు ఇంకా స్వతంత్రం రాని విధంగా ఉంది అని, కేంద్ర రక్షణ శాఖ కంటోన్మెంటు ప్రాంతాన్ని జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని చర్చించడం అభినందనీయమని అన్నారు. మరియు కంటోన్మెంట్ అభివృద్ధిపై ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో వికాస్ మంచ్ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో వికాస్ మంచ్ సభ్యులు ఎలగంటి ప్రభు గుప్తా, అరుణ్ యాదవ్, అంబాల శ్రీనివాస్, మహమ్మద్ ఫసివుద్దిన్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిపై దుర్మార్గుడి అత్యాచారయత్నం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్26:** హైదరాబాద్ ఎల్బీనగర్ లో దారుణం జరిగింది. అభం శుభం తెలియని నాలుగేళ్ల చిన్నారిపై శ్రీకాంత్ అనే కామాంధుడు అరాచకానికి పాల్పడ్డాడు. చిన్నారిని బాత్ రూంలోకి తీసుకెళ్ళి అత్యాచార యత్నం చేశాడు. చిన్నారి అరుపులుతో తల్లి బాత్ రూం వద్దకు వెళ్లి చూసింది. లోపల నుంచి అరుపులు వస్తుండటంతో గట్టిగా బాత్ రూం డోర్‌ను తన్నింది. దీంతో అలర్ట్ అయిన శ్రీకాంత్ తల్లిని తోసేస్తూ బాత్ రూంలోంచి బయటకు పరుగు తీశాడు. ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియని తల్లిదండ్రులు దిక్కు తోచని స్థితిలో గడిపారు. 10రోజుల క్రితమే వారు ఏపీ నుండి హైదరాబాద్‌కు బతుకుదెరువు కోసం వచ్చినట్టు తెలుస్తుంది. నిందితుడు జిహెచ్ఎంసి లో వర్కర్ గా పనిచేరుస్తున్నట్లు సమాచారం.

# నిమ్జ్ ఏర్పాటులో నిరుద్యోగులకు ఉపాధి

– మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

**నేటి ఫోకస్ న్యూస్, సంగారెడ్డి-జూన్26:** నిమ్జ్ అనేది ఒక అద్భుతమైన ఆలోచన అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. నిమ్జ్ రావడంతో జహీరాబాద్ నియోజకవర్గ చుట్టుపక్కల కూడా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నిమ్జ్ వల్ల 3.లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సుమారు 50 వేల కోట్ల వరకు కాస్ట్ పెరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చబోతున్నామని చెప్పారు. రూ. 31 వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోతున్నామని తెలిపారు. మల్లన్నసగర్ భునిర్వసుతుల కోసం. 123.ఉనీ. రద్దు చేయాలని ఆ సైన్డ్ భూములు పట్టా భూములకు సమానంగా నష్టపరిహారం చెల్లించాలని పోరాటం చేశామని ఈ మేరకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు. సీఎం యువకుల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లు తీసుకొస్తున్నారని వాటి వల్ల యువతలో ఎంతో నైపుణ్యత పెరుగుతుందని చెప్పారు.

# ఫిరాయింపుల చట్టం అపహాస్యం..

– సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి..

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్26:**

పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇవాళ సిగ్గు లేకుండా ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని,సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కండువాలు కప్పుతున్నాడని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై తెలంగాణ భవన్‌లో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ. పార్టీ ఫిరాయింపులు మంచిది కాదు.. దీన్ని మనం పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. చట్టాన్ని మరింత బలోపేతం చేస్తాం. ఫిరాయింపు జరిగిన రోజే.. లోక్‌సభలో కానీ, రాజ్యసభలో కానీ, అసెంబ్లీలో కానీ ఆ అభ్యర్థి యొక్క సభ్యత్వం రద్దయ్యే విధంగా చట్టం తీసుకువస్తామని మొన్నటి ఎన్నికల్లో హామీ ఇచ్చారు. పాంచ్ న్యాయ్ సూత్రాల్లో కూడా దాన్ని చేర్చారు. ప్రజలు కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి ఓట్లు వేశారు. ఓట్లు వేసిన ప్రజలను కూడా కాంగ్రెస్ మోసం చేస్తోంది. ఇలాంటి సిగ్గుమాలిన పని కాంగ్రెస్ పార్టీ చేయకూడదు అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టంగా చెబుతున్నారు. దానికి వ్యతిరేకంగా జీవన్ రెడ్డి రాజీనామాకు కూడా సిద్ధపడ్డారు అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు చట్టం ప్రకారం మేం విలీనం అవుతాం అని చెప్పారు. ఆ మేరకు సీఎల్పీని చట్టబద్ధంగా విలీనం చేశారు. కేసీఆర్ ఎలాంటి ఉల్లంఘనకు పాల్పడలేదు. మీ సభ్యులకే మీ పార్టీపై విశ్వాసం లేక 23 మంది ఎమ్మెల్యేల మెజార్టీతో విలీనం చేశారని కోర్టు చెప్పింది. ఇవాళ్నేమో సిగ్గులేకుండా ఇంటింటికి వెళ్లి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నారు రేవంత్ రెడ్డి. కేసీఆర్ ఎవరికీ కండువాలు కప్పలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్వచ్ఛందంగా నాడు బీఆర్ఎస్‌లో చేరారు అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు.

# నేడు కల్కి 2898-ఏడీ విడుదల

## గతంలో ఏ సినిమాకు రానంత క్యూరియాసిటీ













ప్రభాస్, దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబినేషన్ లో వస్తున్న 'కల్కి 2898 ఏడి' నేటి ఉదయం విడుదల కాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోసినిమా ప్రియులు అందరూ ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా విడుదలకు ముందే అనేక సంచలనాలు నమోదు చేస్తోంది. బాహుబలి, ఆర్ఆర్ఆర్ లను మించి ఈ మూవీకి పబ్లిసిటీ వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకోన్, దిశా పటాని లాంటి దిగ్గజ నటీ నటులు వున్నారు. ఇప్పటికే విడు దలైన ఈ సినిమా ప్రచార చిత్రాలు ఆసక్తికరంగా ఉండటమే కాకుండా, సినిమాపై మరింత ఉత్కంఠని పెం చింది. ఈ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ సినిమా పురాణాల ఆధారంగా కల్పిత కథని తీశానని చెప్పారు. శ్రీకృష్ణ భగవానుని నిర్యా ణంతో ద్వాపరయుగం తరువాత కలియుగం ప్రారంభం అవుతుంది. అమితాబ్ బచ్చన్ అశ్వద్దామ పాత్ర లో కనపడనున్నారు. ఇప్పటికే చాలామంది అశ్వద్దామ గురించి తెలుసుకోవడానికి అంతర్జాలంలో వెతుకుతున్నారు. అడిగి తెలుసు కుంటున్నారు. కమల్ హాసన్ కలి పాత్రలో కనపడనున్నారని అంటున్నారు. ఇప్పుడు నడుస్తున్నది కలి యుగం! కలి ప్రభావం గురించి భాగవతంలో వ్యాస మహర్షి చెపుతారు. పోతన గారు ఆ భాగవతాన్ని తెలుగులోకి అనువదించారు. కలి అంటే ఎవరు, అతని ప్రభావం ఎలా ఉంటుంది అనే ప్రశ్నలు ఇప్పుడున్న యువకులు తమ సందేహాల్ని అడిగి తెలుసుకుంటున్నారు.


అశ్వద్దామ పాత్ర వేసిన అమితాబ్ బచ్చన్ ఎందుకు ఒంటికి గుడ్డలు చుట్టుకొని కనపడ్డారు, మామూలుగా అశ్వద్దామకి శ్రీకృష్ణుడు ఎందుకు శాపం ఇచ్చారు, ఇవన్నీ సందేహాలు అడుగుతున్నారు. మరి నాగ్ అశ్విన్ అశ్వద్దామతో మొదలుపెట్టి కలియుగ అంతం ఎలా అవబోతోంది అని కూడా చూపిస్తారా, లేక ద్వాపర యుగం చివర్లో ఏమి జరిగింది, కలియుగం ఎలా మొదలైంది, ఎలా వుండబోతోంది, చివర్లో ఏమవుతుంది ఈ విషయాలను చూపిస్తారా, కథ ఎలా వుండబో తోంది అనే విషయాలు ఆసక్తిక రంగా ఉంటాయి అని అంటున్నా రు. ప్రచార చిత్రాలు చూస్తే అందులో అమితా బ్ బచ్చన్ ఒక ప్రధాన పాత్రలో కనపడితే, ఇంకో ప్రధాన పాత్ర భైరవ పాత్ర అయిన ప్రభాస్. భైరవ అంటే ఈశ్వరుడు అని కూడా ఒక అర్థం వస్తుంది. అయి తే ఇక్కడ ఇంకో ఆసక్తికర అంశం ఏంటంటే, నేపాల్ దేశంలో పాండ వులలో అతి బలసంపన్ను డు అయిన భీముడిని దేవుడుగా కొలుస్తారు. అక్కడ భీమునికి అనేక దేవాలయాలు వున్నాయి. అక్కడ భీముడిని భైరవుడు అని కూడా పిలుస్తారు. మరి నాగ్ అశ్విన్ తీసుకున్న భైరవ పాత్ర నేపాల్‌లో పూజించే భీముడి కి స్ఫూర్తిగా ఏమైనా తీసుకున్నారా. ఇవన్నీ సినిమా చూస్తే కానీ తెలియదు.

కలియుగంలో కలి ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. కలి ఎలా ఉంటాడు అనే విషయంలో అతని వర్ణన కూడా చాలా ఏహ్యంగా ఉంటుంది. పురాణాల్లోనూ కలి యుగంలో ప్రజలు ఎలా ఉండబోతున్నారు, ఎటువంటి పరిస్థితులు ఎదురవుతాయి అనే విషయాల గురించి వ్యాస మహర్షి చెప్పారు. కలియుగం అంతం అవుతున్న కొద్దీ, సమాజంలో అధర్మం పూర్తి గా నశిస్తుంది, మానవుని ఆయుః ప్రమాణాలు పూర్తిగా తగ్గిపోతాయి, దోపిడీలు, దొంగతనాలు, బలవంతుడిదే రాజ్యం అనే విధంగా ఉంటుంది అని చెప్పారు. తండ్రి, కుమారుడు ఇద్దరూ ఒకే అమ్మాయిని వివాహం చేసుకునే స్థితికి వస్తుంది, అంటే అధర్మం అంతగా ప్రబలుతుంది అని చెప్పారు వ్యాస మహర్షి. ధర్మం అనేది పూర్తిగా నశించి పోయిన శంభాలా అనే గ్రామంలో రోజు విష్ణుయశుడు, సుమతి అనే దంపతులకు కల్కి అవతారం గా భగవానుడు జన్మిస్తానని చెబు తారు. ఇప్పుడు 'కల్కి 2898 ఏడి' అని పేరు పెట్టిన దర్శకుడు నాగ్ అశ్విన్ ప్రభాస్‌ని ఏవిధంగా చూపించబోతున్నారనేది ఆస క్తికరం. కాశీకి పురాణాల్లో ఎంతో ప్రత్యేకత వుంది. ఈ నగరం గురించి చాలా గొప్పగా చెపుతారు. యుగాంతం అయిపోయి ప్రళయం వచ్చినప్పుడు, ప్రపంచం అంతా నీటితో మునిగిపోయి, చిమ్మ చీకటి తో నిండి ఉంటే, ఒక్క కాశీ నగ రం మాత్రం చెక్కు చెదరకుండా ఉంటుంది అని పురాణాల్లో చెపుతారు. ఈశ్వరుడు కాశీ నగరంలో తపస్సు చేసాడని అతను సృష్టించిన నగరమే ఇది, అందుకని ఎంత ప్రళయం వచ్చినా ఈ కాశీ నగరం మాత్రం చెక్కు చెదరకుండా ఉంటుందని అంటారు. 'కాశ్యాన్తు మరణాన్ ముక్తి: అంటే కాశీలో మరణిస్తే ముక్తి లభిస్తుంది అని విశ్వా సం. అటువంటి కాశీ నగరాన్ని ఒక ప్రధాన పాత్ర చేశారు దర్శకు డు నాగ్ అశ్విన్. ఇలా పురాణాల ప్రాతిపదికగా ఒక కల్పిత కథతో ప్రేక్షకుల ముందుకు 'కల్కి 2898 ఏడి' అనే సినిమా వస్తోంది. ఇందులో నాగ్ అశ్విన్ తన కల్పిత పాత్రలతో ఎటువంటి కథని ప్రేక్షకులకి అందించబోతున్నారు అనే విష యం నేటి ఉదయం తెలుస్తుంది.

# అవినీతి సబ్జెక్టుగా భారతీయుడు-2

## మూడో పార్ట్ కూడా ఉంటుందన్న డైరెక్టర్ శంకర్

కమల్ హాసన్ హీరోగా దర్శకుడు శంకర్ రూపొందించిన చిత్రం 'భారతీయుడు'. 1996లో వచ్చిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా తాజాగా 'భారతీయుడు-2' ను తెరకెక్కించారు. జులై 12న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో మూవీ టీమ్ మీడియాతో ముచ్చటించి పలు విషయాలు పంచుకుంది. కమల్ హాసన్ మాట్లాడుతూ.. 'అవినీతి విషయంలో అందరి మైండ్ సెట్ మారాలి. 'భారతీయుడు' మొదటి పా ర్ట్ వచ్చినప్పటికీ, ఇప్పటికీ ఈ విషయంలో ఏం మార్పు రాలేదు. ఈ సినిమా అంతా అవినీతి నేపథ్యంలోనే తెరకెక్కించారు. ఇది చూశాక చాలామంది ఆలోచిస్తారు. నేను గతంలో నటించిన కొన్ని చిత్రాల్లోని పాత్రలతో పోలిక ఉండడంతో 'భారతీయుడు'లో భాగం కావాలని అనుకోలేదు. అందుకే శంకర్ తనంతట తానుగా నన్ను తప్పించాలని కావాలనే నా రెమ్యునరేషన్ పెంచాను. కానీ, నిర్మాతలు నా డిమాండ్లు అంగీకరించడంతో ఆ చిత్రంలో నటించాను. శంకర్‌కు తన కథపై నమ్మకం ఎక్కువ. నాతోనే తీయాలని పట్టుబట్టి 'భారతీయుడు' తీశాడు. అతని పట్టుదల చూసి నేను ఆశ్చర్చపోయాను' అని చెప్పారు. తనను ఎన్నో ఏళ్లుగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.









# కల్కి ప్రీ బుకింగ్స్‌లో రికార్డు

## .సలార్‌ను మించి కలెక్షన్లు..




ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి' విడుదలకు ముందే రికార్డు లు సృష్టిస్తోంది. ప్రీ సేల్ బుకింగ్స్‌లో ఇప్పటికే కొన్ని బ్లాక్ బస్టర్ చిత్రాల రికార్డులను బ్రేక్ చేయగా.. ఇప్పు డు 'సలార్' రికార్డును అధిగమించింది. ఈ సైన్స్ ఫిక్ష న్ థ్రిల్లర్ కల్కి 27న ప్రేక్ష కుల ముందుకు రానుంది. ఓవర్సీస్‌లో మాత్రం ఒక రోజు ముందుగానే విడుదల కానుంది. తాజాగా ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ప్రీ సేల్స్ ఓపెన్ చేయగా అవి ప్రభాస్ గత చిత్రం రికార్డును బ్రేక్ చేశాయి. 'సలార్' ప్రీ సేల్ బుకింగ్స్‌ను 'కల్కి' రిలీజ్‌కు ఒక్కరోజు ముందుగానే క్రాస్ చేసింది. ఈ చిత్రం ప్రీ సేల్స్ ప్రారంభించిన గంటల్లోనే 'ఆర్ఆర్ఆర్' రికార్డులను బ్రేక్ చేసింది. ఇక ఇప్పటి వరకు కేవలం నార్త్ అమెరికాలోనే 1,25, 000 టికెట్స్ అమ్ముడైనట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. మరోవైపు 'కల్కి' ఓపెనింగ్ కలెక్షన్లు రూ. 200 కోట్లు ఖాయమంటూ నెటిజన్లు అభిప్రాయపడు తున్నారు. ప్రభాస్ గతంలో నటించిన 'బాహుబలి-2', 'సలార్', 'ఆదిపురుష్', 'సాహో' చిత్రాలు మొదటి రోజు రూ.100కోట్లు సాధించిన సంగతి తెలి సిందే. వీటికంటే 'కల్కి'కి ఎక్కువ కలెక్షన్లు వచ్చే అవకాశమున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నారు. ప్రభాస్ సరసన దీపికా పదుకొణె నటించిన ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్‌లో అగ్ర నటీనటులు అమి తాబ్ బచ్చన్, దీపిక పదు కొణె, కమల్‌హాసన్ కీలక పాత్రలు పోషించారు.